# అగ్నిధార వరుస కథనాలకు స్పందించిన అధికారులు









## గుంతల రోడ్డుపై తాత్కాలిక మరమ్మత్తులు

**అగ్నిధార న్యూస్ మంథని :** భారీ వాహనాలతో ఇసుక ఓవర్ లోడ్ తో రవాణా చేయటం వల్ల ఆర్ అండ్ బీ రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడటంతో అగ్నిధార వరుస కథనాలకు అధికారులలో చలనం ఏర్పడింది.మంథని - ఖమ్మంపల్లి ప్రధాన రహదారిపై మంథని మండలం బిట్టుపల్లి - గద్దలపల్లి గ్రామాల మధ్య భారీ గుంతలు ఏర్పడి ఈ మార్గం గుండా వచ్చి పోయే ప్రయాణికులకు , వాహనదారులకు ఇబ్బందిగా మారి ప్రమాదాల బారిన పడే అవకాశం ఉండటంతో అగ్నిధార న్యూస్ దినపత్రిక ("ప్రాణాంతకంగా మారిన గుంతల రోడ్డు , ప్రమాదాలు జరిగితే బాధ్యులేవరు.?") అను వరుస కథనాల ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లగా అధికారులు పత్రిక కథనానికి స్పందించి రోడ్డుపై గుంతలు లేకుండా పూడ్చి తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు.ఈ తాత్కాలిక మరమ్మతులు చేపట్టిన అధికారులకు అగ్నిధార న్యూస్ దినపత్రిక పాత్రికేయులకు ప్రయాణికులు వాహనదారులు సమీప గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేసి మరల గుంతలు ఏర్పడకుండా ఆర్ అండ్ బి అధికారులు శాశ్వత పరిష్కారం చేపట్టాలని కోరుతున్నారు.

# పంచ పాండవుల దేవాలయం వద్ద బోర్ నిర్మాణ పనులు






- ఐటీ మంత్రి శ్రీధర్ బాబు చొరవతో బోర్ నిర్మాణం
- హర్షం వ్యక్తం చేస్తున్న గంగాపురి గ్రామస్తులు

**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు గంగాపురి పంచ పాండవుల దేవాలయం వద్ద మంత్రి శ్రీధర్ బాబు చొరవతో బోరు నిర్మాణం చేశారు. గంగాపురి గ్రామ ప్రజల కోరిక మేరకు ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు నిధులు మంజూరు చేయడంతో బోరు నిర్మాణం జరిగింది. గ్రామస్తుల వినతి మేరకు బోరు వేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు నాలుగో వార్ద్ గంగాపురి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. బోరు నిర్మాణంతో త్రాగునీటి కొరత తీరుతుందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంథని పట్టణంలో మూడు బోర్లు మంజూరు కాగా అందులో ఒకటి గంగాపురి పంచ పాండవుల దేవాలయం వద్ద వేశారు ఈ కార్యక్రమంలో గంగాపురి కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన

ఎన్నడూ లేని విధంగా రామగుండం నియోజకవర్గం లో అభివృద్ధి చేసి చూపిస్తాం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** శుక్రవారం రోజున యూనివర్సిటీ గ్రాండ్స్ నిధుల నుండి 86.5 లక్షలతో శాతవాహన యూనివర్సిటీ కాంపౌండ్ వాల్ శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అనంతరం రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ...ఎన్నడూ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత సంవత్సర కాలంలో రామగుండం నియోజకవర్గం లోప్రజాపాలనముఖ్యమంత్రివర్యులురేవంత్రెడ్డిప్రభుత్వంలో,ఉపముఖ్యమంత్రిబట్టివిక్రమార్క,మరియు ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్బాబుసహకారంతో రామగుండం నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలుజరుగుతున్నాయి అన్నారుతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ, 500 కే గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంటు, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, తెల్ల రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం పంపిణీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సదుపాయానికి 10 లక్షలకు పెంపు, కటింగ్ లేకుండా వడ్ల కొనుగోలు సన్నబడ్లకు 500 చొప్పున బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, అనేక సంక్షేమ కార్యక్రమాలు చేసుకుంటూ పోతున్నాం అని ప్రజలందరూ అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలి అన్నారు. గత ప్రభుత్వం గ్రామాలలో మరియు పట్టణంలో అభివృద్ధిని తుంగలో తొక్కి లక్షల కోట్లు దోచుకుని తిన్నారు అనిఅన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు చెక్కులు పంపిణీ

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి, ఆమనగల్, మాడుగుల, కడ్తాల్, మండలాల లోని మహిళా సంఘం సభ్యులకు నేడు ఆమనగల్ పట్టణంలోని లక్ష్మీ గార్డెన్ లో ఉదయం 10:30 గంటలకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి చేతుమీదుగా మహిళా సంఘాలవారికి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు.కావున మండలంలోని మహిళా సంఘం లోని సభ్యులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సింగల్ విండో చైర్మన్ , తాజా మాజీప్రజాప్రతినిధులు ,యువజన కాంగ్రెస్ మరియు ఎన్ ఎస్ యు ఐ కాంగ్రెస్ నాయకులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయా గలరని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

బిఆర్ఎస్ పార్టీ నాయకులు బావండ్ల మధు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ కాలనీకి చెందిన అందేపాకుల ఇద్దయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఈ విషయం స్థానిక బి ఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్నబిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ బావండ్ల మంజుల మధు మృతుడు కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా బావండ్ల మధు మాట్లాడుతూ, బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మబ్బు సాయిలు, గోపాల్, రామకృష్ణ, నేరటి మల్లేష్, విష్ణు సామ మనోహర్ ,అంజి, తది తరులు పాల్గొన్నారు.

## మార్కెట్ చైర్మన్ యటా గీత నరసింహ ఆధ్వర్యంలో కొల్లాపూర్ సభకు కాంగ్రెస్ నాయకులు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కొల్లాపూర్ లో నిర్వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బహిరంగ సభకు కడ్తాల్ మండల కేంద్రం నుండి మార్కెట్ చైర్మన్ యటా గీత నరసింహ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నుంచి బయలు దేరడం జరిగింది.ఈ సందర్భంగా జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు.కార్యక్రమంలో, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్య నాయక్, డిసిసి ప్రధాన కార్యదర్శి బిక్య నాయక్, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ మాజీ జెడ్పిటిసి శ్రీపతి శ్రీనివాస్ రెడ్డి ,గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హనుమా నాయక్ లతో కలిసి డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ చేగురి వెంకటేష్ మార్కెట్ డైరెక్టర్ నరేష్ నాయక్ కాంగ్రెస్ నాయకులు రామ్ చందర్ నాయక్, మంకీ శ్రీను, బాలరాజు రేణు ,రమేష్, మహేష్, ఖాదర్ రేణు కుమార్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలి

పిడిఎస్ యు విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకుడు సంతోష్




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండలం కొట్ర గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పి డి ఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సర్వే చేయడం జరిగింది. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకొని విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం కూడ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్ మాట్లాడుతూ, స్కూల్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని, విద్యార్థులకు సరిపడా బెంచీలు ఏర్పాటు చేయాలని, క్రీడలు ఆడించడానికి వ్యాయామ ఉపాధ్యాయుడిని నియమించాలని అన్నారు. వెల్దండ ఎంఈఓ నాగర్ కర్నూల్ డి ఈ ఓ,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్పందించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో, పి డి ఎస్ యు నాయకులు కార్తీక్, మల్లేష్, ఆంజనేయులు, నితిన్, రామ్, సిద్దు, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండలం లోని అజిలాపురం గ్రామానికి రేవల్లి చాకలి లచ్చయ్య అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. ఈ విషయాన్ని స్థానిక టిఆర్ఎస్ పార్టీ నాయకుడు సిద్ధ గొని రమేష్ గౌడ్ ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతురాలి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలుపుతూ స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తూ మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిద్ధగోని రమేష్ గౌడ్, సిద్ధగోని పరమేష్ గౌడ్, కేశ మౌని లింగం గౌడ్, కేశ మౌని శంకర్ గౌడ్ ,గుడిగంటి నిరంజన్ , పబ్బు జంగయ్య, రేవల్లి మహేష్ ,కేశ మౌని జంగయ్య, కాలే బీరప్ప,రవళి శ్రీను, రేవల్లి మహేష్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

